# ఆ బిగువు రొమ్ములు

"శ్రీ"

★

- ఆ పైట బిగింపులో ఎంతో ఆకర్షణ కనిపించేది.
- నా మనసుని చేయట్టుకుని బలవంతంగా ఆమె పైటదగ్గరికి తీసుకుపోయేది.
- బింకమైన ఆరొమ్ముమీద బుర్ర ఆనించి నిద్రపోవాలనిపించేది.
- నాబుజంమీద చేయేసింది. ప్రతి రక్తబిందువు జల్లుమంది.

కరుణా! కరుణా! కొంచెం తిప్పి చూపించవూ!

ఆమె నావైపు చూడకుండా సీపేపరు నాకు కనిపించేలా తిప్పింది. లెక్క పూర్తిగా యెక్కించాను.

"అయిందా! మరి మేష్టరు వొస్తున్నారు" అని పక్కన నవ్వింది! దోసపలుకుల్లాంటి ఆమె పలువరుస సిఫాయల్లా కనిపించాయి. కరుణతోపాటు మేష్టారు నాకూ మార్కు వేశారు.

★

కరుణ క్లాసులోకల్లా లెక్కల్లో తెలివైన పిల్ల. మంచి చురుకైంది, స్నేహపాత్రురాలు. ఆనాటి మాపరిచయంలో, స్నేహంలో, యే స్వార్థాలు, లాంచాలూ యే కోశానా లేవు.

ఒకనాడు నేను బడిలోకి ముందుగా వొచ్చాను. ఇంకా పిల్లలెవ్వరూ రాలేదు. కరుణ మాత్రం పుస్తకం చదువుకుంటూ మూల కూచుంది. నన్నుచూసి సంతోషంతో వొచ్చావూ! చూచి వ్రాతవ్రాశావా? అంది.

"లేదు" అన్నాను.

మరి మేష్టరు కొట్టరూ, నేచెప్తాంటాను నువ్వు వ్రాసేయి తొరగా అయిపోతూంది" అంది.

నే కొత్తగాకొన్న పెరుమాళ్ చెట్టిపెన్సిలు తీసి వ్రాయడం ప్రారంభించాను. కరుణచేతిలో పెన్సిలు తీసి చాలా బాగావుంది. యేదీ అని తీసుకుని చిత్తుకాగితంమీద వ్రాసి యెంత మెత్తగా వ్రాస్తూంది!" అంది. "నీక్కావాలా, తీసుకో. నే నింకోటికొనుక్కుంటాలే" అన్నాను.

ఆమె మొదట్లో తీష్కోలేదు. 'మనస్నేహం యింతేనామరి' అని కొంచం బలవంతం జేసిన మీదట తీసుకుంది. అపుడు ఆమె ముఖంలో పున్నమ వెన్నెల నాట్యమాడింది. ఆమె సంతోషం పట్టలేక నాబుజంమీద చేయేసింది. నా ముఖంలో కూడా యెందుకో అప్రయత్నంగా ఆమె బుజంమీదికి వెళ్లిపోయింది!

"లెక్కలు అదీ చూపిస్తూంటానేం" అంది.

నేనూ యెంతోసంతోషించాను. ఆరోజుల్లో పెరుమాళ్ చెట్టి పెన్సిలంటే చాలాగొప్ప. అంత ఖరీదైన పెన్సిలు యిచ్చేయడంతోనే ఆశ్చర్యమైంది.

★

మానాన్నగారికి వుద్యోగంలో మార్పు. కొన్నాళ్లకి నాపట్నవాసం చదువు సాంబారు మెతుకులు సిద్ధమయ్యాయి.

మాక్లాసులో "గిరిజా" అనే మలయాళీ పిల్ల వుంది. నలుపైతేనేం ఆ నునుపైన చెంపలూ, సొద ముక్కు నన్నాకర్షించాయి. అసలు మలయాళీలగురించి నే చాలా విచిత్రంగా విన్నాను. అందుచేత ఆమెను చూచేఫరికి నాకు నవ్వాగేదికాదు. ఆపైట బిగింపులో యెంతో ఆకర్షణ కనిపించేది. నామనసుని చేయట్టుకొని బలవంతంగా ఆమె పైటదగ్గరికి తీసుకుపోయేది.

ఆమె యెంతో వుషార్‌గా తిరుగుతూండేది. ఆమెని చూచిననాటినుండీ నామనసు మనసులోలేదు. అస్సలు యీపట్నం నేనెందుకొచ్చిందీ, యేంజేస్తూందీకూడా మర్చిపోయేను. ఎన్నో వూహాలు నా మనోవీధిగుండా కార్లకంటే, విమానాలకంటే ముందుగ పోతూండేది. బింకమైన ఆ రొమ్ములమీద బుర్రఆనించి నిద్రపోవాలనిపించేది.

ఇంటికొచ్చినా ఆమె మొహం నాకన్నుల ముందర కనబడేది. ఆమెతో పరిచయం చేసుకోవాలని ఎన్నో విధాల ప్రయత్నించాను. ఎంతో ధనాన్ని ఖర్చుపెట్టాను. ఆమెకోసం ట్రిప్లికేన్ రోజుకీ అధమం ఆరుసార్లయినా తిరిగాను. ఆమెకోసం,ఆపవిత్రమూర్తికోసం రేయింబవలు కలవరింతలే.

నాగది కిటికీలోనుంచి సాయంత్రం వొచ్చిపోయే స్త్రీల అందచందాలు చూస్తూ, ఆనందిస్తున్నాను.మాకుయెదురుగావున్న యింట్లో... వో యౌవ్వన స్త్రీ కొత్తగా కనిపించింది. యింత అప్సరాంగనను, ఆంధ్రాంగనను వొదులుకుని, కాని ఫలంకోసం, అందరాని ఫలంకోసం అనవసరంగ, అర్థరహితంగా ఆశించడం ఎందుకు? ఆమె నన్ను బాగా పట్టిచూచింది. ఆమెముఖం నా కప్పుడే చిరపరిచయం అయిపోయినట్లైంది. కాముకుని దృష్టి అలాగే వుంటుంది కామోసు నాకున్నట్టు. ఆమె బత్తాయి తొక్కలు పారేయడం మానేసి నాకేసి అదే చూడ్డం చూస్తోంది. ఎంత అదృష్టం? నాకే ఆశ్చర్యమేసింది. నేనే ముఖం వొంచుకున్నాను. ఆమె నవ్వింది. చేయూపింది. ఏదోరకంవారీ అనుకున్నాను. చప్పట్లుకొట్టింది. యేమిటాధైర్యం? నామనసు కలవరపడిపోతోంది. మెదడు వేడెక్కిపోతోంది. ఎన్నోతలపులు, భావాలు నాలో బైల్దేరాయి. మర్నాడు పెందడాలేవొచ్చేశాను. స్కూలునుండి-ఆమె యివతలకి వొస్తూందికదా చూద్దామని అప్పటికి రమారమి మూడవుతుంది. చలంగారువ్రాసిన ''పద్మావతి'' చదువుతున్నట్టు పేజీలు తిరగేస్తున్నాను.

దృష్టిమాత్రం ఆమె బిగువు రొమ్ములమీదే వుంది. ఆ 'సగరరాజు' యెంత అదృష్టవంతుడు ఆచెట్ల నీడల్లో, ఆచల్లని ప్రదేశంలో ఎంత హాయి అనుభవిస్తున్నాడు.

అవతల నాపేరుతో పిలుపు వినబడింది.

ఆపిల్లే! ఎందుకు? నేను మెట్లు దగ్గరికి వెళ్ళాను.

'ఏం- మర్చిపోయేవ్!' అని నా బుజం మీద చేయేసింది.

ప్రతిరక్తబిందువూ జల్లుమంది. నేనాలోచనా ప్రపంచంలో పడిపోయెను. ఆమెనవ్వుతో, ''స్నేహితురాలు కరుణ'' అనేసరికి నాశరీరం నా స్వాధీనం తప్పిపోయింది. నా కరుణా!... నా ప్రియమైన కరుణే!! ఇద్దరం గదిలోకి వెళ్ళాం. ఆమె ఎంత మారిపోయింది. ఎంత ఆకర్షణా, తేజస్సూ కొచ్చిందీ! ఆమె చనువుగా నాగదంతా తిరిగిచూసింది. పుస్తకాలన్నీ కెలికింది. ''కరుణా! మీరిక్కడికొచ్చి ఎన్నాళ్లయింది?

''మొన్ననే. ఇక్కడికి నాన్నగారికి బదిలీ అయింది.''

ఆమె నాచేతిలో 'పద్మావతి'ని తీసుకొని తిరగేస్తూంది. కిటికీలోంచి వొచ్చేకాంతి ఆమెముఖంమీద పడుతూంటే చూస్తున్నాను.

ఎవరో చెరుకుముక్కలమ్ముతున్నాడు. కేకేసి రెండుముక్కలు తీసుకున్నాను. కరుణకి

ఒకటిచ్చాను. ఇపుడే ఫలహారం తీసుకున్నానంది.

వీల్లేదుతిను. ఎప్పుడున్నా దేగా ఆబెట్టుసరి!

'లెక్కటూ అవీ చెప్తావా?' అన్నాను- నవ్వుతూనూ. ఇంకా జ్ఞాపకంవుందీ మనిషినే మర్చిపోయి నామాటలెల్లా జ్ఞాపకం వున్నాయి?''

ఇద్దరం కిటికీలోకూచుని పేళ్లు అవతలకి పారేస్తున్నాం. యెవరు పెద్దపేడు లాగుతారో అని పందెం వేసుకున్నాం. పాపం కరుణముక్క బద్దలేసింది. ఎగుపు దేరింది. అందుచేత పేళ్లు రావడంలేదు. కొంచంసేపు శ్రమపడి పారేసింది.

''కరుణా! యిదిగో యీముక్క కొరుకు' ఎంత బావుందంటావు?' అన్నాను.

ఆమె కొరుక్కుని, ఎంత బావుందంటావు అంటూ మరోమారు కొరుక్కుంది.''

''అమ్మా- అంతా తినేయనిస్తానేం'' అని లాగేసుకున్నాను.

కాని పాపం ఆమె నవ్వుతూనేవుంది. నేను పేళ్లుతీసేసి ''యింత తీసుకో'' అని చేతిలో వున్న జానెడుముక్క ఆమెకి అందించాను. ఆమె నవ్వుతూ తీసుకుంది.

నాచేతులు కడుక్కుని కుర్చీలోకూచుని సిగరెట్ ముట్టించాను. రెండుచేతుల్తోను బిగబట్టి ఆమెముక్క కొరుకుతూంటే ఆపైటసడలి ఆ బిగువురొమ్ములు... కారుకొండల్లా... నా హృదయోద్రేకం హెచ్చిపోయింది. యీ ప్రపంచాన్ని మర్చిపోయేను... సిగరెట్టు కాలుస్తూ ఆమెకేసి చూస్తూను. ''కరుణా! మనం పెండ్లి చేసుకుందామా?''

''ఛా. యేంపెండ్లి! వొద్దు. మనస్నేహానికి, మన పవిత్రమైన ప్రేమకి కోరికోరి మనమే యెడబాటు కల్పించుకున్నామన్న మాట.''

''లేదు కరుణా. సంసారసుఖంలోపడి అంతులేని ఆనందాన్ని అనుభవిద్దాం కరుణా''

''నీవు నాకంటె చాలా చిన్నదికావు? అలాంటప్పుడు మనకి పెళ్లేంటి?''

''ప్రేమకి చిన్నపెద్ద తారతమ్యాలు లేవుగా?'' నా చెంపమీద ముద్దుపెట్టుకుని,

''నిజమే పూరికే అట్లా నువ్వేమంటావో అని అన్నా''

''స్నేహంలో ప్రారంభమై, ప్రణయంతో చిగిర్చి వికసించిన మనప్రేమ యీ విశాలజగత్తులో నిల్చిపోతుంది. మనలో స్వార్థం లేనన్నాళ్లు మనప్రేమ అతులితానందంలో కేళి ఆడుతుంది'' లతలాంటి ఆమెచేతులు నానడుమున్ని చుట్టుకుంటూన్నాయి. అంతకంతకీ యినుపరేకుల్లా చుట్టుకపోతున్నాయి!


## అన్నివ్యాధులకు

నరముల బలహీనత, తలదిమ్ము, మలబద్ధమునకు, చెడురక్తము మొదలైన వ్యాధులకు

### ఆతంకనిగ్రహమాత్రలనే వాడుడు.

మంచి గుణమునిచ్చుమందు 32 మాత్రలు గల డబ్బీ వెల రూ 1/- వివరములకు మా కామశాస్త్ర పుస్తకమును చదువుడు. ఉచితముగా పోస్టుఖర్చులు లేక పంపబడును.

ఆతంకనిగ్రహ ఫార్మసీ,

26, బ్రాడ్వే, మద్రాసు.